# తుంగభద్రతీరంలో ..గుప్తనిధులు లభ్యం..!!



గుప్తనిధల తవ్వకాలు జరిగాయనే స్థలం

- నెల రోజుల క్రితం ఓ వ్యక్తి దుర్మరణంకు కారణం ఇదేనా..!!
- ఆలస్యంగా నాగులదిన్నెలో చర్చాంశనీయం
- మూడు రోజులుగా ఆ ఆరుగురి పై విచారణ..?
- చక్రం తిప్పుతున్న అధికార పార్టీ నాయకుడు
- ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆభరణాలు ఏమార్చారా..?

**నందవరం ( ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి) :** 2009 ఏడాదిలో తుంగభద్ర నదికి వరదలు సంభవించిన వేళ నేల మట్టం అయిన ఇళ్లలో కొందరు వ్యక్తులు నిగట్టుకుని గుప్తనిధుల ఆన్వేషన చేపడుతున్నట్లు తెలుస్తుంది. గతంలో ఓ ఇంట్లో బంగారు నాణేలు అభ్యం అయిన నందవరం మండలం నాగులదిన్నె గ్రామంలో మరో మారు గుప్తనిధలు వాసన గుప్పు మందా..? లేక షికార్లు పుకార్లు అయ్యాయా..?

మిగతా 2లో




నేటి దినపత్రిక

**సూర్య**

www.suryaa.com



**కర్నూలు | నంద్యాల**

బుధవారం | 22 జనవరి 2025 పేజీలు 8


### నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులుగా

# అభిరుచి మధు

- ఒకే నామినేషన్-ఏకగ్రావంగా ఎన్నిక
- నంద్యాలలో అంబరాన్నంటిన సంబరాలు
- రాష్ట్ర అభివృద్ధికి రూ.3లక్షల కోట్లు
- కూటమి ప్రభుత్వానికి వెన్నుదన్నుగా బీజేపీ
- బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా అభిరుచి మధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర బీజేపీ అధిష్టానం జిల్లా అధ్యక్షుల ఎన్నికకు ఎన్నికలను నిర్వహించింది. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌళి నంద్యాల ఆర్‌వోగా నియమించింది. రెండు రోజుల నుంచి ఆయన నంద్యాలలో ఎన్నికల ప్రక్రియను చేపట్టారు. సోమవారం బీజేపీ

మిగతా 2లో



బీజేపీ అధ్యక్షుడిగా అభిరుచి మధును ప్రకటిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌళి

### కర్నూలు జిల్లా కమల దళపతిగా

# అక్కమతోట రామక్రిష్ణ



కర్నూలు జిల్లా బీజేపీ అధ్యక్షుడు అక్కమతోట రామక్రిష్ణ

- ప్రకటించిన రిటర్నింగ్ అధికారి రమేష్‌నాయుడు
- నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపిన పార్టీ నేతలు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు జిల్లా కమలం పార్టీ దళపతిగా మంత్రాలయం నియోజకవర్గానికి చెందిన అక్కమతోట రామక్రిష్ణను పార్టీ అధిష్టానం నియమించింది. జిల్లా అధ్యక్షుడిగా ఆయనను నియమిస్తూ మంగళవారం రిటర్నింగ్ అధికారి పోతుకుంట రమేష్‌నాయుడు రాష్ట్ర పరిశీలకులు యాదవ్ సమక్షంలో ప్రకటించారు. మంగళవారం నగరంలోని నరసింహారెడ్డి నగర్‌లోని నగరూరు బాంకెట్ హాల్‌లో ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి వాల్మీకి, జిల్లా మాజీ అధ్యక్షుడు నీలకంఠ, రాష్ట్ర నాయకులు పోలంకి రామస్వామి,

మిగతా 2లో



టీజీ వెంకటేష్‌ను కలిసిన అక్కమతోట రామక్రిష్ణ

### సీఎం కృషితో విశాఖ ఉక్కు పరిశ్రమకు

# ఆర్థిక భరోసా

6లో



ఎంపీ బైరెడ్డి శబరి



మాట్లాడుతున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసాను సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చారని, ఉత్తరాంధ్రకే కాకుండా యావత్ ఆంధ్రరాష్ట్రానికి మణిహారం విశాఖ కార్మాగారం వేలాది మంది తెలుగోళ్లు కలిసి వీరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ అని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఫరూక్ మాట్లాడుతూ గత వైసీపీప్రభుత్వంలో నాపై ఉన్న కేసుల నుంచి నాకు విముక్తి కల్పించండి, కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టు పెడతానని సీఎం జగన్‌రెడ్డి ఢిల్లీ వెళ్లేవాడని

మిగతా 2లో

### జాతీయ రహదారుల భూ సేకరణను

# పూర్తి చేయండి

- జిల్లా కలెక్టర్లకు,జేసీలకు వీడియో కాన్ఫారెన్స్ ద్వారా ఆదేశించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాష్ట్రలలో వివిధ జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ వాటిపై బైపాస్ రహదారుల నిర్మాణానికి సంబంధించి అవసరమైన భూ సేకరణను వేగవంతం పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లు, జేసీలను ఆదేశించారు. మంగళశారం రాష్ట్ర సచివాలయం నుంచి రెవెన్యూ, అటవీ, ఆర్‌అండ్‌బీ, జాతీయ రహదారుల సంస్థ,మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు అండ్ హైవేస్ శాఖల దారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా

మిగతా 2లో



టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి, జేసీ విష్ణుచరణ్

### భూ సేకరణను

# వేగవంతంగా పూర్తి చేయండి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని వివిధ జాతీయ రహదారుల ప్రాజెక్టుల నిర్మాణం, విస్తరణకు అవసరమైన భూ సేకరణను పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జేసీలతో పాటు రెవెన్యూ, అటవీ, టీఆర్‌అండ్‌బీ, నేషనల్ హైవేస్ అథారటీ ఆఫ్ ఇండియా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ జాతీయ రహదారుల వంటి ప్రాధాన్యత రహదారుల నిర్మాణం,

మిగతా 2లో

# తుంగభద్రతీరంలో .. గుప్తనిధులు లభ్యం..!!

(మొదటి పేజి తరువాయి)

అంతు పట్టడంలేదు గత నెల రోజుల క్రితం ఓ వ్యక్తి తుంగభద్ర తీరంలో ఓ ఇంట్లో గుప్తనిధులు తీస్తూ మృత్యు వాత పడ్డారని కుటుంసభ్యులు ఆరోపిస్తూ అక్కడక్కడ పంచాయితీలు పెట్టించడంతో గ్రామంలో గుప్తనిధుల విషయం చర్చాంశనీయంగా మారింది. ఏనోట విన్నా 32 కేజిలు, 30 కేజిలు, 20 కేజీలు బంగారం అభ్యం అయినట్లు ఓ వ్యాపార వర్తకుని కనుసన్నల్లో బందుబలంగం అంతా కలిసి తవ్వకాలు చేపట్టారని గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఇందులో అధికార పార్టీ నాయకుడు కలుగజేసుకుని చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తుంది.. నెల రోజుల క్రితం వ్యక్తి మరణిస్తే ఇంతవరకు లేని సమస్య ఎందుకు బయటకు పొక్కిందంటే ఇందుకు కారకులు అయిన వారు అధికారపార్టీ నేతలతో కాకుండా తెలంగాణకు చెందిన ఓ యువకున్ని నమ్ముకుని అనంతపురం జిల్లాలో దొరికిన బంగారాన్ని అమ్ముకున్నారా.. లేక ఏమార్చి వేశారా అని వాటాలకోసం పంచాయితీకి రాకపోవడంతో వారిని ఆధికార పార్టీ నాయకుడు  నందవరం పోలీసులకు అప్పగించి బెదిరింపులకు పాల్పడుతున్నట్లు బలమైన ఆరోపణలు ఉన్నాయి. ఇంత జరుగుతున్నా ఏ ఒక్క అధికారి చర్యలు తీసుకోక పోవడంతో అనేకంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. ఆరుగురిని తీసుకెళ్లిన అధికారులు విచారణ నెపంతో అసలు విషయాన్ని బయటకు రాకుండా కాలం


హిందూపురంలో మోసపోయ్యామని చూపుతున్న గిల్టు నగలు

వెల్లవేస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు.. కేజిల్లో బంగారు ఆభరణాలు కదా చేదన అంటే చాలా సమయం పడుతుందనే వాదన కూడా లేకపోలేదు.. దిలా ఉండగా ఆరుగురు అనంతపురం జిల్లాలో నగలు కొనుగోలు కూడా పలు అనుమానాలకు తావిస్తుంది..

**రాముడు చావుకు కారణం గుప్తనిధులేనా.. :** నాగులదిన్నెలో  నెల రోజుల క్రితం చెరుకులపాడు రాముడు  మృతి గల కారణాలు మాత్రం గుప్తనిధులు వెలికి తీయడంలో జరిగిందని కుటుంబసభ్యులు రోదిండం.. పంచాయితీలు పెట్టించడంతో విషయం అంతా వ్యాపించింది.. రాముడు మరణానికి కారకులు ఎవరూ అన్నది బహిర్గతం చెయ్యకుండా పార్టీ అధికారాన్ని అడ్డుపెట్టుకుని గుప్తనిధులు అంటూ ఓ నాటకాన్ని నడుపుతున్నారు. ఆపాత్రదారి.. అసలు సూత్రదారి అనుకుంటున్నారు. ఒకవేళ ఇది నిజమేనా అంటే స్థలంకు సంబందించిన యజమానులు కురాకుల వలి, కురాకుల నభిరసూల్‌లు మాత్రం మాస్థాలాల్లో గోతులు తవ్వారని తెలుపుతండటం తో గుప్తనిధలు తవ్వకాల విషయానికి బలం చేకూరుతుంది.. వీరి కుటుంబం భూస్వామి కుటంబం కావడంతో గుప్త నిధలు కోసం జరిగిన తవ్వకాలు జరుపుకున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. అయితే ఎంతవరకు గుప్త నిధులు అభ్యం అయ్యాయనేది ఎరుక ఎవరికి తెలియాలి..  అయితే ఈ తతంగం ఎవరు చేపట్టారని పోలీసులు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలియవచ్చింది..

**నీది తెనాలి .. నాది తెనాలి అని మోసపొయ్యారా.. !! :** ఇటీవల గుప్తనిధులు తవ్వారు అని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు తెలంగాణ ప్రాంత వాసిని నమ్ముకుని దాదాపు 5 లక్షలతో బంగారు కొనుగోలుకు వెళ్లి  అనంతపురం జిల్లాలో ఓ సినిమాలో మాదిరి మీది తెనాలి.. మాది తెనాలి అనే విదంగా మీది సీమనే మాది సీమనే అంటూ మోసానికి గురయ్యాం అనే వాదనలు ఉన్నాయి.. వారు నిజమైన బంగారం చూపి గిల్టు నగలు అందించి బెదిరించడంతో లక్షల్లో డబ్బు పోగొట్టుకుని  చేసేదిలేక ఇబ్బందులు పడుతున్న సమయంలో గుప్తనిధులతవ్వకాలంటూ పిడుగులా  నాగులదిన్నె గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు, అధికారులతో జతకట్టి కథను రక్తి కట్టించడం జరిగింది.. ఈ నిధుల తవ్వకాల్లో లభ్యం అయిన దానిలో కీలక పాత్ర ఆ నేత మేతకోసం ముందుకు పోతున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..

**గుప్త నిధులు అన్ని కేజిలా.. :** తుంగభద్ర తీరంలో ఒకప్పటి దొరల రాజ్యం.. పెద్దపెద్ద భూస్వాములన్నారు.. రైతులకు అప్పు ఇచ్చి ఆదుకున్న ఆసాములు ఉన్నారు.. ఒకానొకప్పుడు ఏరువాక పౌర్ణమికి ఎద్దులకు బంగారు ఆభరణాలు, ఒడ్డానాలు పెట్టి ఊరేగించిన ఘటనల నాగులదిన్నె పేరుగాంచిందే.. వరదల్లో సర్వం కోల్పోయి ఊర్లు వదిలి బతుకుతున్న ఈ కుటుంబాలు ఇల్లు చేరలేక.. ఊరు వద్దంటూ బతుకుతున్నారు.. ఇక్కడ సామంతులు, రాజులు ఏలిన ప్రాంతం అయితే కాదు కావున 30, 40 కేజిల బంగారు ఎక్కడ ఉంటుందనే  అనే వాదన లేక పోలేదు.. ఇదంతా ఓ వర్గాన్ని ఇబ్బంది పెట్టాలనే కుట్రలో బాగస్వామ్యం  అయిఉంటుందా అనే అనుమానాలు లేక పోలేదు..

# కర్నూలు జిల్లా కమల దళపతిగా అక్కమతోట రామక్రిష్ణ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జిల్లా ప్రజా పరిషత్, కర్నూలు.

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు
నెం.ఇ14/337/2018 తేదీ: 18.01.2025

కర్నూలు జిల్లా, జిల్లా పరిషత్ ప్రాంగణంలో మూడు సంవత్సరాల కాలానికి,  01.04.2025 నుండి 31.03. 2028 వరకు వాణిజ్య ప్రకటనల బోర్డుల కొరకు స్థలము లీజు ఇవ్వబడును. లీజు అంచనా మొత్తము రూ.20.00 లక్షలు. టెండరు ప్రారంభపు తేదీ: 23.01.2025 ఉదయం 10.30 గంటలు. టెండరు స్వీకరణకు చివరి తేదీ: 07.02.2025 సాయంత్రం 4.00 గంటల వరకు తదుపరి వివరముల కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్ ప్లేస్ **http://apeprocurement.gov.in** నందు చూడవచ్చును. ఫోన్‌నెంబర్లు: 9963178619, 9491592524.

ముఖ్య కార్యనిర్వహణ అధికారి,
జిల్లా ప్రజాపరిషత్, కర్నూలు.

(మొదటి పేజి తరువాయి)


అక్కమతోట రాక్రిష్ణను ఆదోని ఎమ్మెల్యే అభినందిస్తున్న బీజేపీ నాయకులు

వినూషరెడ్డి సమక్షంలో నూతన అధ్యక్షునిగా నియామక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు నూతన జిల్లా అధ్యక్షుడి పేరును ప్రకటించారు. జిల్లాలో సుమారు 10మంది జిల్లా అధ్యక్ష పదవి కి పోటీ పడగా చివరకు అధిష్టానం నలుగురి పేర్లను పరిగణలోకి తీసు కొని ముఖ్య నాయకులు, కార్యకర్తల అభిప్రాయాల మేరకు చివరగా అక్కమతోటరామక్రిష్ణను జిల్లా అధ్యక్షునిగా ప్రకటించారు. ఆయన రాబోయే మూడు సంవత్సరాలు అధ్యక్ష పదవిలో కొనసాగుతారు.

**కిసాన్‌మోర్చా నుంచి జిల్లా అధ్యక్షుడి వరకు:** కర్నూలు జిల్లా బీజేపీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన అక్కమతోట రామక్రిష్ణ గతలలో కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అనుభవం ఉంది. మంత్రా లయం నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం ఆయన చేసిన కృషితోపాటు జిల్లాలోని సీనియర్ నాయకులు అక్కమతోట రామక్రిష్ణ వైపు ఆసక్తి  చూపడంతో ఆయనకు జిల్లా అధ్యక్ష పదవి దక్కింది. జిల్లా నూతన అధ్యక్షునికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలి పారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు నగరూరు రాఘవేంద్ర, జి.ఎస్.నాగరాజు, ప్రేమ్‌కుమార్, కాశీవిశ్వనాథ్, పిటీ.సాయిప్రదీప్, మధుగౌడ్, మహిళా నాయకురాలు గీతామాధురి, మాలతి పాల్గొన్నారు.

**క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి:** క్షేత్రస్థాయిలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు శక్తివం చన లేకుండా కృషి చేస్తానని నూతన జిల్లా అధ్యక్షుడు అక్కమతోట రామక్రిష్ణ పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షునిగా ప్రకటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై పార్టీ ఉంచిన  నమ్మకాన్ని ఒమ్ము చేయకు ండా పనిచేస్తానన్నారు. ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని, అందరినీ సమన్వయం చేసుకొని పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లాలోని ప్రధానమైన సమస్యల పై తన వంతుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రాజ్యసభ్య మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. బీజేపీ రాష్ట్ర నాయకులు కపిలేశ్వరయ్య, విట్టా రమేష్ పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులుగా అభిరుచి మధు

(మొదటి పేజి తరువాయి)

జిల్లా కార్యాలయంలో నామినేషన్లను స్వీకరించారు. అభిరుచి మధు ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆయన ఎన్నిక లాంఛనమైంది. మంగళవారం ఉదయం బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా అభిరుచి మధును ఆర్‌వో చంద్ర మౌళి ప్రకటించారు. ఆయనను అధ్యక్షుడిగా ప్రకటించిన వెంటనే నంద్యాలలో సంబరాలు అంబరాన్ని అంటాయి. బీజేపీ కార్యాలయంలో జరిగిన ఎన్నిక అనంతరం జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఇప్పటికే రూ.3 లక్షల కోట్లను అందించిందని అన్నారు. కూటమి ప్రభుత్వానికి కేంద్రంలోని బీజేపీ వెన్నుదన్నుగా నిలిచిందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పయనంలో నడవడానికి బీజేపీ ఎంతో దోహదపడుతుందని అన్నారు. గడిచిన ఐదేళ్ళల్లో రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని మరిచిపోయే విధంగా నిధులను అందించిందని అన్నారు. రైల్వే జోన్, పోలవరం ప్రాజెక్టు, రాజధాని, జాతీయ రహదారులు, రైల్వే జంక్షన్లకు భారీగా నిధులను అందించిందని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదం పోకుండా రూ.12వేల కోట్ల నిధులను ఇచ్చి


అభిరుచి మధుపై పూల వర్షం కురిపిస్తున్న దృశ్యం

ఆదుకుందని అన్నారు. ముందుగా తనను అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు కేంద్ర, రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గడిచిన ఐదేళ్ళుగా నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్‌గా ఉంటూ జిల్లా కోఆర్డినేటర్‌గా బాధ్యతలను రాష్ట్ర అధిష్టానం అప్పగించిందన్నారు. గత 7 నెలల్లో బీజేపీకి చేసిన సేవలను గుర్తించి కోఆర్డినేటర్‌గా అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించానని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 29 మండలాల్లో బీజేపీ వ్యవస్థ లేకపోవడాన్ని గుర్తించి బలోపేతం చేశానని అన్నారు. అన్ని మండలాల్లో తిరిగి లక్షలకు పైగా ప్రాథమిక సభ్యత్వాలతో


నంద్యాలలో సంబరాల ర్యాలీని నిర్వహిస్తున్న బీజేపీ శ్రేణులు

పాటు క్రియాశీలక సభ్యత్వాలను చేయించానని అన్నారు. 1250 బూత్ కమిటీలను ఏర్పాటు చేయడమేకాకుండా ప్రతీ మండలానికి అధ్యక్షుడిని నియమించడంతో పాటు కమిటీలను  వేయడం జరిగిందన్నారు. తన పనితీరును గుర్తించిన రాష్ట్ర పెద్దలు జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేయడంతో బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. రాష్ట్రంలో నంద్యాల జిల్లా సభ్యత్వంలో ఐదవ స్థానంలో ఉందని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచనలేకుండా కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటానని అన్నారు.



అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం అంటున్న అభిరుచి మధు

రాబోయే ప్రతీ ఎన్నికల్లో రాష్ట్ర పార్టీ తీసుకునే నిర్ణయాలను అమలుకు కృషి చేస్తానన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నంద్యాల జిల్లా నుంచి సీట్లను కోరుతామని అన్నారు. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి కూటమి ఒప్పందంలో భాగంగా దక్కే స్థానాల్లో పోటీ చేసి ప్రతి ఒక్కరిని గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడా మురళీధర్, కశెట్టి కృష్ణమూర్తి, డాక్టర్ ఇంటి ఆదినారాయణ, నిమ్మకాయల సుధాకర్, షబానా, బిజ్జం వెంకట సుబ్బారెడ్డి, బీవీ సుబ్బారెడ్డి, చల్లా దామోదర్‌రెడ్డి, కశెట్టి చంద్ర, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్చార్జిని వ్యతిరేకించడం సిగ్గుచేటు..

● వెన్నుపోటు నాయకులను పార్టీ నుండి భహిష్కరించాలి..



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**దేవనకొండ మేజర్ న్యూస్ :** టిడిపి పార్టీలో ఉంటూ టిడిపికి వెన్నుపోటు రాజకీయాలు చేయడమే కాకుండా పార్టీ అధిష్ఠానం నియమించిన ఇన్చార్జిని వ్యతిరేకించడం సిగ్గుచేటని అలాంటి వారిని టిడిపి పెద్దలు పార్టీ నుండి పూర్తిగా భహిష్కరించాలని దేవనకొండ మండల టిడిపి నాయకులు బడిగింజల రంగన్న,నీలకంఠం గౌడ్,ఈదుల దేవర బండ సుభాన్,ఆకుల వీరేశ్,వెంకటస్వామి గౌడ్ అన్నారు.మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో మండల టిడిపి నాయకులు,కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ తరపున పోటీ చేసి ఓడిన వారే ఆయా నియోజకవర్గాల్లో ఇన్చార్జిలుగా ఉంటారని ఇందులో బాగంగానే మన ఆలూరుకు టిడిపి అభ్యర్థిగా ఓడిన వీరభద్ర గౌడ ఇన్చార్జిగా ఉన్న విషయం అందరికీ తెలుసన్నారు.కానీ కొందరు పార్టీ పేరు చెప్పుకుంటూ ఎన్నికల సమయంలో మరో పార్టీకి అమ్ముడుపోయి మన పార్టీ అభ్యర్థులను ఓడించేందుకు వెన్నుపోటు రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. ఇందులో భాగంగానే గత జడ్పీటిసి ఎన్నికలలో కూడ పార్టీకి ఎవరు వెన్నుపోటు రాజకీయాలు చేశారో మండల ప్రజలకు కూడ తెలిసిన విషయమేనన్నారు.అలాంటి వెన్నుపోటు నాయకులే ప్రస్తుతం మన నియోజకవర్గ ఇన్చార్జిని వ్యతిరేకిస్తూ కుటిల రాజకీయాలు చేస్తూ పార్టీకి చెడ్డ పేరు తీసుకువస్తున్నారని మండి పడ్డారు.పార్టీ పెద్దలు ఇలాంటి వెన్నుపోటు నాయకులను గుర్తించి వారిని పార్టీ నుండి పూర్తిగా భహిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వెలమ కూరుభాస్కర్, నాగేశ్వరావు,రాజాసాహెబ్,మస్తాన్,బడెసాహెబ్,రుద్ర, చాంద్,ఎర్రగోటి బాలు,సతీష్,మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రాయితీలకు ఈ-క్రాప్ ప్రామాణికం

– బహుళ పంటలతో రైతులకు లాభాలు

– మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి పవన్‌కుమార్

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మాదవరం, మోత్కూరు గ్రామాలలో మండల వ్యవసాయాధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌లో మండల పరిధిలోని రైతులు ఈ -క్రాప్ నమోదు చేసుకోవాలని, ప్రభుత్వం అందించే రాయితీలకు అర్హులవుతారని అన్నారు. ఏక పంట కాకుండా బహుళ పంటలు వేసుకోవడం వలన రైతులకు ఆర్థికంగా లాభాలు ఉంటాయని అన్నారు. మినుముపంటల్లో పల్లాకు తెగులు ఉధృతి అధికంగా ఉన్న చోట సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, వరి పంట సాగులో సుడో మెనస్ పిచికారి చేయడం వల్ల సంక్రమించే తెగుళ్ళు నివారించుకోవచ్చునని అన్నారు. నార కొసలు తుంచి నాటడం వల్ల కాండం తొలుచు పురుగు ఉధృతిని తగ్గించవచ్చునని, పిలకలు అధికంగా రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సుధారాణి, గ్రామ సెరీకల్చర్ సహాయకులు నాగలింగం, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతను, శాస్త్రీయ దృక్పథాన్ని పెంచండి

**– డీఈవో ఎస్.శ్యామ్యూల్‌పాల్ అన్నారు.**



పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల్లో సృజనాత్మకతను, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.శ్యామ్యూల్ పాల్ అన్నారు. మంగళవారం నగరలోని తన కార్యాలయంలో బాలోత్సవ నిర్వాహకులతో కలిసి 4వ బాలోత్సవ పండుగ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ మొబైల్ అడిక్షన్, సామాజిక మాధ్యమాల వల్ల విద్యార్థులు సృజనాత్మకతను కోల్పోతున్నారన్నారు. సహజమైన విద్యార్థులను తయారు చేయడంలో మన పాత్ర కీలకమన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా చూసుకోవాలన్నారు. నిర్వహక సభ్యులు శేషయ్య, ప్లానింగ్ కన్వీనర్ కెంగార మోహన్, ధనుంజయ, రవికుమార్, జయరాజు, మద్దిలేటి, జెల్లి రంగస్వామి పాల్గొన్నారు.

# పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి



రైతులకు లివర్ ట్యానిక అందిస్తున్న పశువైద్యురాలు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండలంలో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉయ్యాలవాడ, హరివరం పశువైద్యాధికారులు డాక్టర్ నాగశైలజ, డాక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి కోరారు. గ్రామాల్లో మంగళవారం పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఉయ్యాలవాడలో 360 మేకలు, గొర్రెలకు నట్టల నివారన మందును, 180 పశువులకు చికిత్సలు చేశారు. హరివరంలో 20 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, 750 మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందును పంపిణీ చేసినట్లు పశువైద్యాధికారి తెలిపారు. పశువులకు అనారోగ్యం సోకిన వెంటనే పశువుల ఆసుపత్రికి తీసుకురావాలని పాల్గొన్న రైతులను కోరారు. అనంతరం పశువులకు ఉపయోగించే లివర్ ట్యానిక్‌ను, ఎముకల పొడిని రైతులకు పంపిణీ చేశారు.

# వాల్మీకుల చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి : వాల్మీకి నేతలు



మాట్లాడుతున్న వాల్మీకి నేతలు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కొంతమంది వాల్మీకి వ్యతిరేక శక్తులు వాల్మీకుల గురించి మీడియా ద్వారా తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని, ఇది మంచిది కాదని వాల్మీకి సంఘం సీనియర్ నేత కుభేరస్వామి, మహర్షి వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బోయ పులికుండన్న, నాగేశ్వరినాయుడు అన్నారు. మంగళవారం నగరంలోని బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ వాల్మీకులు 1956కుముందు ఎస్టీలుగా ఉమ్మడి రాష్ట్రంలో ఉండేవారన్నారు. కొంతమంది రాజకీయ కుట్రతో ఎస్టీలుగా తొలగించి ప్రాంతీయ వ్యత్యాసంతో మైదాన ప్రాంతంలో బోయలు బీసీలు అని, ఏజెన్సీలో ఎస్టీలని విభజించి కులానికి ద్రోహం చేశారన్నారు. వాల్మీకులు అన్ని విధాల వెనుకబడి ఉన్నారన్నారు. అయితే కొంతమంది వాల్మీకులు అన్ని రకాలుగా అభివృద్ధి చెందారని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. వాల్మీకులను అన్ని పార్టీలు ఓటు బ్యాంకు కోసం వినియోగించుకుంటున్నారన్నారు. ఈ పద్ధతిని మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో పెద్దయ్య, సుధాకర్‌నాయుడు, నరసింహులు, సాయి, వంశీ, నాయుడు పాల్గొన్నారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి




గోపవరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**మహానంది, మేజర్‌న్యూస్ :** రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నరేంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలంలోని గోపవరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి నాగేశ్వరరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం పలు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజామృతంతో నారును శుద్ధి చేయడం వలన వరిలో తెగుళ్ళను నివారణ చేసుకోవచ్చునని అన్నారు. రైతులకు ప్రకృతి వ్యవసాయంపై వివరించారు. ప్రతి ఒక్కరూ యాజమాన్య పద్దతులను పాటించాలని సూచించారు. మహానంది మండలంలో ఇప్పటి వరకు 4 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం మహిళా సంఘాలతో చేపిస్తున్నామని అన్నారు. ఈ సంవత్సరం నుంచి మరో రెండు గ్రామాల్లో చేయించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ సతీష్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, ఉద్యాన సహాయకులు రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

**కర్నూలు నగరం, మేజర్ న్యూస్:** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని నగర కమిషనర్ కమిషనర్, కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.రవీంద్రబాబు ఆదేశాల మేరకు మంగళవారం ప్రభుత్వ టౌన్ మోడల్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఓటు హక్కు ప్రాముఖ్యత అంశంపై ఈ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులు 23న జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారు. 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజేతలకు బహుమతులు, ప్రశంసపత్రాలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ, అధ్యాపకులు జావా గంగాధర్, జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు బుక్ కీపర్లను తొలగించాం



మాట్లాడుతున్న ఎపిఎం శ్రీనివాసులు

**బనగానపల్లె,మేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలో స్వయం హాయక సంఘాలకు బుక్ కీపర్లుగా పని చేస్తున్న సాయి, మధులను నిబంధనల మేరకే తొలగించామని వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ అడ్డాకుల శ్రీనివాసులు తెలిపారు. సదరు బుక్ కీపర్లు పొదుపు సంఘం మహిళల దగ్గర అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో మండల సమాఖ్య తరపున ఫకూర్‌బి ఆధ్వర్యంలో విచారణ జరిపి బుక్‌కీపర్లు లంచం తీసుకుంటున్నారన్న విషయం నిర్ధారణ కావడంతో సంబంధిత అధికారులకు సమాచారమిచ్చి మండల సమాఖ్య వారిని తొలగిస్తున్నట్లు తీర్మాణం చేసిందన్నారు. అయితే స్వయం సహాయక సంఘాలకు చెందిన కొందరు మహిళలు వారిని ఉద్దేశపూర్వకంగా తొలగించారని వారు ఏ తప్పు చేయలేదని నిరసన వ్యక్తిం చేశారు.

# అధ్వానమైన రహదారుల మరమ్మతులకు చర్యలు తీసుకోండి



రహదారులను పరిశీలిస్తున్న కమిషనర్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగరంలో అధ్వానంగా తయారైన రహదారులకు మరమ్మతులు చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని నెహ్రూనగర్, రాధాక్రిష్ణ థియేటర్ రోడ్డు, జమ్మిచెట్టు, వడ్డేగేరి, డాక్టర్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. ఆయా కాలనీల్లో ధ్వంసమైన రహదారులు, మురుగుకాలువలను పరిశీలించి, అవసరమైన నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అదే విధంగా గార్గేయపురం డంప్‌యార్డులో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ చేస్తున్న డ్రోన్ సర్వేను కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి విశ్వేశ్వరరెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, ఎంఈ సత్యనారాయణ, డీఈఈ క్రిష్ణలత, గంగాధర్, కార్పొరేటర్ ఫర్హాన్‌ఖాన్ పాల్గొన్నారు.

సూర్య
బుధవారం | 22 జనవరి 2025

# తెలుగు కీర్తి అవార్డు అందుకున్న కేవీఆర్ పాఠశాల ఉపాధ్యాయుడు


అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయుడు బోయశేఖర్

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కర్నూలు కేవీఆర్ పాఠశాలలో చిత్రలేఖన ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ప్రముఖ కవి, రచయిత బోయ శేఖర్ తెలుగు సాహిత్యానికి చేస్తున్న కృషికి గాను తెలుగు కీర్తి అవార్డు లభించింది. మంగవారం విజయ వాడలోని శ్రీకౌత పూర్ణానంద్ విలాస్ కళావేదికలో జరిగిన కార్యక్రమంలో బోయ శేఖర్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కేవీఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ సాధు శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, ఉపాధ్యాయ సిబ్బంది, సాహితి, విద్య, కళారంగం సభ్యులు, కుటుంబ సభ్యులు, సూదిరెడ్డి ప్రజలు అభినందనలు తెలిపారు.

కెవి.నాగేశ్వరయ్యకు తెలుగు కీర్తి అవార్డు : కర్నూలు వాసి ప్రముఖ కవి, రచయిత, ప్రవచనకర్త, కళాకారుడు శివశ్రీ కెవి.నాగేశ్వరయ్య తెలుగుకీర్తి అవార్డును అందుకున్నారు. శ్రీశ్రీ కళావేది వరల్డ్ రైటర్స్ ఫోరమ్, వరల్డ్ పోయేట్రి తెలుగుఅసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్తగా విజయవాడలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీశ్రీ కళావే సంస్థ అధ్యక్షుడు కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా కె.వి.నాగేశ్వరయ్య తెలుగుకీర్తి బిరుదును ఇస్తూ ఘనంగా సత్కరించారు.


అవార్డు అందుకుంటున్న కెవి.నాగేశ్వరయ్య

# రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఏడిఫై విద్యార్థి ఎంపిక

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** విజయవాడలో ఈ నెల 23 నుంచి 25తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు నగరంలోని ఏడిఫై విద్యార్థి వర్షిత్ ఎంపికయ్యాడు. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో విద్యార్థి వర్షిత్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ జోసెఫ్‌డేవిడ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థి వర్షిత్ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ వంశీక్రిష్ణ, కో-ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థి వర్షిత్‌ను అభినందిస్తున్న దృశ్యం

# చంద్రబాబు కృషితో ఉక్కుకు ఆర్థికభరోసా..


మాట్లాడుతున్న టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి

- రూ.11,440 కోట్లు సాయాన్ని ప్రకటించడం అభినందనీయం
- విశాఖ స్టీల్ ప్లాంట్ వైసీపీ నిర్లక్ష్యం వలనే అప్పుల్లో కూరుకుపోయింది..

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రకే గాళ యావత్ ఆంధ్ర రాష్ట్రానికి మణిహారం, విశాఖ కర్మాగారం వేలాది మంది తెలుగోళ్లు కలిసి విరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాంధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్దరించడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్నివిధాలా సహకారం అందిస్తుందని టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాపై ఉన్న కేసుల నుంచి నాకు విముక్తి కల్పించాలని మా రాష్ట్రాన్ని తాకట్టు పెడతానని సీఎంగా జగన్ రెడ్డి ఢిల్లీ వెళ్లేవాడు. నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు హస్తినాకు వెళ్లి వస్తున్నారు. ముఖ్యమంత్రి హస్తిన పర్యటనకు వెళ్లి వచ్చిన ప్రతి సారి ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం గుడ్ న్యూస్ చెబుతూనే ఉంది. నేడు ఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేసిందన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం చేయాలని, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏవిధంగా పరిరక్షించాలని చంద్రబాబు ఆహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే అప్పుల్లో కూరుకుపోయింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితోపాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించింది. నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి స్టీల్ ప్లాంట్‌ను గట్టెక్కించింది చంద్రబాబు గారే తప్పుడు కూతలతో వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసిన వారి మాటలను వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని స్పష్టం చేశారు.

# జీజీహెచ్‌లో నూతన వెల్‌నెస్ క్లీనిక్ ప్రారంభం

**కర్నూలు క్రైమ్, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మంగళవారం నూతన వెల్‌నెస్ క్లీనిక్‌ను కర్నూలు వైద్యశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టినరసమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటే శ్వర్లు మాట్లాడుతూ కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో ఉండే వైద్య సిబ్బంది, వైద్య నిపుణులు, డైటీషియనన్లు, మెడికల్ సోషల్ వర్కర్, సిబ్బంది ఈ క్లీనిక్‌లో ఉంటారన్నారు. ప్రతి సోమవారం, బుధవారం ఔట్‌పేషెంట్లకు ఓపీ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. డిప్యూటీ సూప రింటెండెంట్ శ్రీరాములు ఆయా శాఖల అధికారులు వెంకటేశ్వరరావు, సింధుసు బ్రమణ్యం, సుధకుమారి, సింధియా శుభప్రద, శివబాలనగాంజన్, కిరణ్‌కుమార్,సావిత్రిభాయి పాల్గొన్నారు.



# వేగవంతంగా సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి సహకారంతో మాజీ మండల అద్యక్షులు అంబాల రామకృష్ణా రెడ్డి విజ్ఞప్తి మేరకు మండలంలోని మేజర్ గ్రామ పంచాయితీ అయిన పలుకూరు గ్రామంలో సిమెంట్ రోడ్ల పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. పలుకూరు బస్టాండు నుండి ఆంజనేయస్వామి దేవాలయం చెన్నకేశవ స్వామి దేవాలయం మీదుగా తెలుగుపేట చివరి వరకు ఈ రోడ్డు నిర్మాణ పనులు నిర్వహిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాలాంజనేయులు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం కింద 19లక్షలు జిల్లా మినరల్ ఫండ్స్ 71లక్షలు, సిమెంట్ రోడ్లు మరియు కాల్వల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కాగా సదరు కాలనీ ఇరుకుగా ఉండటం చేత కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడమేకాక మురికి నీరు అంతా రోడ్లపైన నిలిచి ఉండటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి నిధులు మంజూరు చేసినట్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలిపారు. ప్రస్తుతం బస్టాండు నుండి కాల్వ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని కాల్వ పనులు పూర్తి అయిన వెంటనే సిమెంట్ రోడ్ల నిర్మాణం మొదలు పెడుతున్నట్లు తెలిపారు. రోడ్ల నిర్మాణానికి తమవంతుగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు వల్లపు శివశంకర్, ఎంపిటిసీ సభ్యులు చాకలి హుసేని, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాలాంజనేయులు వెంట ఉండి పనులను పరిశీలిస్తున్నారు.


రోడ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అధికారులు

# ట్యాంకర్ల ద్వారా ప్రజలకు మంచినీరు సరఫరా

**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పగిడిరాయి గ్రామంలో జరుగుతున్న గ్రామ దేవతల దేవర ఉత్సవాల సందర్భంగా మంగళశారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ట్యాంకర్ల ద్వారా ప్రజలకు మంచినీటిని సరఫరా చేశారు. గ్రామంలో రెండురోజులపాటు జరుగుతున్న దేవర ఉత్సవాల్లో మంచినీటి సమస్య రాకూడదని ముందు జాగ్రత్తగా ట్యాంకర్లతో నీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సలహాదారుడు బోడిబండ హనుమంతు,పంచాయతీ కార్యదర్శి రాజునాయక్‌లు మాట్లాడుతూ దేవర ఉత్సవాల్లో వేలాదిమంది భక్తులు పాల్గొనడం వల్ల భక్తుల సౌకర్యం కోసం పారిశుధ్య సమస్య, విద్యుత్ దీపాలు, తాగునీటి సమస్య తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.



# పొలం పిలుస్తోంది కార్యక్రమం


వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖా అధికారులు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని చెరువుపల్లి, పలుకూరు గ్రామ రైతు సేవా కేంద్రాల యందు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఎ.ఒ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వరి పంట మరియు మొక్కజొన్న పంటపై వివిధ చీడ పీడల గురించి అవగాహన కలిపచారు. అంతేకాకుండా రసాయనిక ఎరువులు యాజమాన్య పద్దతులపై అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా రైతులను రబీ పంట నమోదు చేసుకోవలసిందిగా తెలిపారు. కంది రైతులు రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవడం ద్వార మద్దతు ధరకు కంది పంటను 7,550 రూపాయలు క్వింటాల్‌కు అమ్ముకోవచ్చునని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సీజేరియన్ కాన్పులు చేయాలి

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిలో సీజరియన్ కాన్పులు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బోయ క్రాంతి నాయుడు పేర్కొన్నారు. మంగళవారం పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రి వారు సందర్శించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇంచార్జీ కల్పనాతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సిబ్బంది లేక చిన్న చిన్న సర్జరీలు జరుగుతున్నాయని, సీజరియన్ డెలవరికి అవ సరం అయ్యే సదుపాయాలు, సిబ్బంది లేక చేయడం లేదని వైద్యులు తెలిపారన్నారు. ప్రస్తుత నాయకులు, అధికారులు, ప్రభుత్వం వీటిపైన దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇంచార్జీ హర్షవర్థన్, జిల్లా కార్యదర్శి మోహమ్మద్, సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.



# దగ్ధమైన కంది పంట

**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని రోళ్ళపాడు గ్రామంలో ఆనంద్, శాంతయ్య అనే రైతులకు చెందిన కంది పంట మంగళవారం దగ్ధమైంది. ఆనంద్ అనే రైతుకు చెందిన మూడెకరాల కంది పంట, శాంతయ్య అనే రైతుకు చెందిన 1.45ఎకరాల కంది పంట అగ్నికి కాలిపోయింది. గత రెండురోజుల క్రితం కంది పంటను కోసి పొలంలోనే కుప్పలువేశారు. అయితే ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పొలంపక్కనే ఉన్న కొండలకు నిప్పు పెట్టడంతో మంటలు కొండల నుంచి కంది పంటకు వ్యాపించడంతో పంట కాలిపోయింది. దీంతో రైతులకు రూ.2లక్షల వరకు నష్టం జరిగింది. ప్రభుత్వం ఆ రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా
# చర్యలు చేపట్టండి : ఎమ్మెల్యే గిత్త


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** కొలను భారతి క్షేత్రంలో ఫిబ్రవరి 2న జరిగే వసంతపంచమి వేడుకలకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు. మంగళవారం కొలను భారతి పుణ్యక్షేత్రంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. క్షేత్రంలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. చారుగోసిన నదిని, ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ వసంత పంచమి వేడుకల సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. వారికి సరిపడ వసతులను, సౌకర్యాలను కల్పించాలని అన్నారు. త్రాగునీటి కోసం ట్యాంకులను ఏర్పాటు చేయాలని అన్నారు. శివపురం గూడెం నుంచి క్షేత్రం వరకు రహదారి పనులను చేపట్టాలని అన్నారు. వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ స్థలం కేటాయించాలని అన్నారు. వైద్య శిబిరాలను, టాయిలెట్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అన్నారు. స్త్రీల కోసం ప్రత్యేక దుస్తు మార్పిడి గదులు కేటాయించాలని అన్నారు. అధికారులు సమన్వయంతో అన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. ఆర్టీసీ బస్సులను ఆత్మకూరు, నందికోట్కూరు డిపోల నుంచి ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు సరిపడా వసతులను కల్పించాలన్నారు. అనంతరం ఆలయ పరిసరాలలో నెలకొన్న సమస్యలపై అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో ఆర్డీవో నాగజ్యోతి, గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, ఈవో రామలింగారెడ్డి, తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీవో మేరీ, మండల కన్వీనర్ నారపురెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


చారుగోసిన నదిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

## హమ్మయ్య..! కార్గిల్ యోధుడిపై కనికరించిన మున్సిపాలిటీ

- సుమారు ఆరు నెలల తరువాత ఇంటి పన్ను మినహాయింపు ఉత్తర్వులు
- మాజీ సైనికుడు దౌలత్‌ఖాన్ నేలకొరిగిన తరువాత జారీ అయిన ఉత్తర్వులు
- ఇది 'నంద్యాల మున్సిపాలిటీ స్పెషల్'


కౌన్సిల్ ఆమోదించిన ఆజెండా


PROCEEDINGS OF COMMISSIONER, Nandyal Municipality

నంద్యాల మున్సిపల్ కమీషనర్ నిరంజన్‌రెడ్డి జారీ చేసిన ఇంటి పన్ను మినహాయింపు ఉత్తర్వులు


కార్గిల్ యోదుడు దౌలత్‌ఖాన్ (ఫైల్‌ఫోటో)

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** దేశం కోసం దేశ సరిహద్దులో ప్రాణాలను పణంగా పెట్టి పోరాడే...పోరాడిన సైనికులకు, మాజీ సైనికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంటి పన్ను మినహాయింపు సౌకర్యాలను కల్పిస్తున్నాయి. నంద్యాల జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్న కార్గిల్ యోధుడు, మాజీ సైనికుడు దౌలత్ ఖాన్ ఇంటి పన్ను మినహాయింపుకు నంద్యాల మున్సిపాలిటీ కనికరించింది. ఇంటి పన్ను మినహాయింపు కోసం కాళ్ల వేసుకొనే చెప్పులు అరిగిపోయేలా నంద్యాల మున్సిపాలిటీ కార్యాలయం చుట్టూ తిరిగినా మానవత్వం చూపని నంద్యాల మున్సిపాలిటీ చివరికి దౌలత్‌ఖాన్ నేలకొరిగిన తరువాత మినహాయింపు ఉత్తర్వులు జారీ చేసి శహభాష్ అని పించుకుంది. వివరాల్లోకి వెళితే...మాజీ సైనికుడు దౌలత్ ఖాన్ 24 సంవత్సరాలు సైనికుడిగా పని చేసి పదవీ విరమణ తరువాత ఆయన నంద్యాలలో స్థిరపడ్డారు. పదవీ విరమణ సంవత్సరంలో వచ్చిన డబ్బుతో నంద్యాలలో ఇంటిని కొనుగోలు చేసి కుటుంబంతో సంతోషంగా గడపాలని ఆశించారు. అందులో భాగంగానే మాజీ సైనికులకు, సైనికులకు ప్రభుత్వాలు కల్పించే ఇంటి పన్ను మినహాయింపు కోసం నంద్యాల మున్సిపాలిటీని సంప్రదించారు. ముందుకు ఇందుకు మున్సిపల్ ఉన్నతాధికారులకు ఆర్జీ సమర్పించారు. గత ఏడాది జులైలో నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ మాజీ సైనికుల ఇంటి పన్ను మినహాయింపు అంశాన్ని ఆమోదించింది. అప్పటి నుంచి నంద్యాల మున్సిపల్ కమీషనర్ జారీ చేసే ప్రొసీడింగ్స్ కోసం దౌలత్‌ఖాన్ అడగని ఉన్నతాధికారి, అధికారి లేరు...అడగని ఉద్యోగి లేరు. చేతి వచ్చిన చివరి కూతురును తీసుకొని మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయాడు. చివరికి ఈ ఏడాది జనవరి 10వ తేది నంద్యాల మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని రెవెన్యూ విభాగం ఎదుట చిన్న కుమార్తె సమక్షంలో రెవెన్యూ విభాగం సాక్షిగా దౌలత్‌ఖాన్ నేలకొరిగాడు. ఈ ఘటన జిల్లాలో సంచలనం రేపింది. ఇప్పటికే నంద్యాల మున్సిపల్ కార్యాలయాన్ని ఎన్నో వివాదాలు చుట్టు ముట్టిన విషయం పాఠకులకు విధితమే. ఈ ఘటనపై ప్రధాన పార్టీలో స్పందించక పోయినా ప్రజా సంఘాలు, ఎన్డీబీఐ, సిపిఐలు తమ గళాన్ని వినిపించాయి. చివరికి దౌలత్‌ఖాన్ కుటుంబం న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించింది. ఈ క్రమంలో అధికార టిడిపి, ప్రతిపక్ష వైసీపీలు దౌలత్‌ఖాన్ కుటుంబాన్ని పరామర్శించి న్యాయం చేస్తామని ఒకరు, న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని మరొకరు హామీ ఇచ్చారు. ఆ తరువాత సంక్రాంతి సెలవులకు ఇంకా రెండు రోజులు గడువు ఉన్నా ఇంటి పన్ను మినహాయింపు ఉత్తర్వులు జారీ చేయని నంద్యాల మున్సిపాలిటీ సెలవుల తరువాత ఈనెల 16న నంద్యాల మున్సిపల్ కమీషనర్ నిరంజన్‌రెడ్డి ప్రొసీడింగ్స్ ఉత్తర్వులు జారీ చేశారు. సాక్షాత్తు ఎంఎల్‌సి ఇసాక్‌బాష ఆ సమయంలో చేసిన వ్యాఖ్యలు నంద్యాల మున్సిపాలిటీ నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచాయి. కౌన్సిల్ ఆమోదించిన అంశం అమలుకు మహా అయితే ఒక్క రోజు అలాంటిది ఆరు నెలలు కావచ్చింటూ చేసిన వాఖ్య పెద్ద దుమారాన్ని రేపిన విషయం పాఠకులకు విధితమే. ఈ నేపథ్యంలో దౌలత్ ఖాన్ అసవులుబాసిన తరువాతైనా ఇంటి పన్ను మినహాయింపు ఉత్తర్వులను జారీ నంద్యాల మున్సిపాలిటీ తమకు తామే సాటి అంటూ నిరూపించుకుంది.

## జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన కేశవరెడ్డి విద్యార్థులు



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** యూనిఫైడ్ కౌన్సిల్ ఒలంపియాడ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షల్లో నగరంలోని వెంకటరమణ కాలనీ కేశవరెడ్డి పాఠశాలకు చెందిన 11మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలలో చదువుతున్న తన్విత మాధురి, మేదిని, కీర్తిక్రియ, దీక్షిత్‌గౌడ్, రమాహనుమంత్, షాలినిపండా, పూజిత, నీరల్‌సాయి, గౌతమ్‌రెడ్డి, శరణ్యసాయి, హన్సినిలు టాప్‌టెన్ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.కేశవరెడ్డి మంగళశారం విద్యార్థులను అభినందించారు. ఒలంపియాడ్‌పరీక్షలు అనేవి విద్యార్థుల్లో సృజనాత్మకతతోపాటు ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు. విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారి ఉన్నతోముఖాభివృద్ధికి తోడ్పడేలా తమ పాఠశాలలు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సుంకులమ్మ అవ్వను దర్శించుకున్న ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్



**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని రాంపల్లి గ్రామ సమీపన నేరేడుజల్ల నందు ఉన్న శ్రీశ్రీ సుంకులమ్మ అవ్వ, శ్రీ ఆంజనేయ స్వాములను మంగళ వారం శాసనసభ స భ్యులు కేఈ శ్యామ్‌కు మార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు తిరుపాల్ నాయుడు, శ్రీనివాసులు, హేమాద్రినాయుడులు కేఈ శ్యామ్‌కుమార్‌కు సాగతం పలికి శాలువాతో సత్కరించి ఆలయంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేఈ శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేవుని పట్ల భక్తిభావాలు కలిగి ఉంటే మానవుడు ప్రశాంతంగా జీవిస్తారని తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా విసిబుల్ పోలీసింగ్ తనిఖీలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లాలో విసిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ముమ్మర తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, అక్రమ మద్యం, పీడీఎస్ రైస్, గంజాయి, తదితర అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో సైబర్ క్రైం, రోడ్డు ప్రమాదాలు, డ్రగ్స్ వాడకం వల్ల జరిగే నష్టాలు, మహిళలపై జరిగే నేరాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. విసిబుల్ పోలీసింగ్ తనిఖీల్లో ఆయా గ్రామాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు.


తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

## వలసలు వెళ్లొద్దు... ఉపాధి పనులు కల్పిస్తాం - ఏపిఓ తిమ్మారెడ్డి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** వలసలు వెళ్ళొద్దు... ఉపాధి పనులను కల్పిస్తామని ఏపిఓ తిమ్మారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాధవరం, రచ్చుమర్రి, సూగూరు, చిలకలడోన గ్రామాల్లో ఉపాధి కూలీలకు మంగళవారం అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి పథకం ద్వారా కల్పించే 100రోజుల పనిదినాలను అందరూ వినియోగించుకోవాలని, ఉపాధి అధికారులు ఇచ్చిన కొలతల ప్రకారం ఉపాధి పనులు చేసుకుంటే మీ సొంత ఊరిలోనే రోజుకు రూ.300ల వేతనం వస్తుందని, పిల్లలకు చదువులు విడిపించి పిల్లల భవిష్యత్తుకు నష్టం కలిగించొద్దని, పనులు కావాల్సిన వారందరికి ఉపాధి పనులు కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో ఈసి శ్రీనివాసులు, టిఏలు రేణుక, మరద్వాతి, హనుమంతు, ఎఫ్ఏలు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు పూజలు చేస్తే గ్రామం సుభిక్షంగా ఉంటుంది



**చిప్పగిరి, మేజర్ న్యూస్ :** చిప్పగిరి మండలం దేగుల హాల్ గ్రామంలో ఏరూరు హెూతూరు శీనప్ప నిర్వహించిన దేవర ఉత్సవాలకు ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పాల్గొని దేవతలకు ప్రత్యేకంగా పూజలు చేశారు. అలాగే గుంతకల్లు పట్టణంలో దాసరి హరి దేవర ఉత్సవాలకు ఎమ్మెల్యే విరుపాక్షి, అనంతపురం వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి,మంజునాథ్ రెడ్డి,సీనియర్ నాయకులు వాల్మీకి చినబాబులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ దేవతలకు దేవర ఉత్స వాలు నిర్వహిస్తే ఆయా గ్రామాలు,వారి కుటుంబాలు సుభిక్షంగా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శేకన్న,మార్కెట్ వెంకటేష్, మల్లికార్జున, పెద్ద పెద్దయ్య,రమేష్ లు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్లు సీజ్

**పాములపాడు, మేజర్ న్యూస్ :** స్థానిక హెూటలలో గృహ అవసరాల సిలిండర్లు వ్యాపార పరంగా వినియోగిస్తున్న 7 గ్యాస్ సిలిండర్లు ఆర్ఐ ఖాజాబీ మంగళవారం తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన రాత్రి విజిలెన్స్ అధికారులు విశ్వనాథ్ సిద్ధయ్యలు ఆకస్మికత తనిఖీ నిర్వహించారని చెప్పారు మూడు హెూటల్లో నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్ లను జప్తు చేసి తమకు స్వాధీనం చేశారని చెప్పారు వినియోగిస్తున్న హెూటల్ యజమానులపై నిత్యవసర వస్తువుల చట్టం 1955 మేరకు 6ఏ నమోదు చేసినట్లు చెప్పారు జప్తు చేసిన సిలిండర్లను ఆత్మకూరు గౌరీ శంకర్ గ్యాస్ ఏజెన్సీ వారికి అప్పగించినట్లు తెలిపారు ఆమె వెంట వీఆర్వో శివన్న ఉన్నారు.

## జాతీయ రహదారుల భూ సేకరణను పూర్తి చేయండి

(మొదటిపేజి తరువాయి..)

విస్తరణకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత నిర్మాణ సంస్థలకు సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, జేసీలకు ఆదేశించారు. అనంతరం జిల్లాల వారీగా కలెక్టర్లు, జేసీలతో జాతీయ రహదారులకు సంబంధిం చి పెండింగ్‌లోఉన్న భూసేకరణ, అటవీ అనుమతులపై సీఎస్ విజయానంద్ సమీక్షించారు. భూ సేకరణకు సంబంధించి నిబంధనల ప్రకారం రైతులకు పరిహారం అందించాలని, భూసేకరణ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి ఆయా నిర్మాణ సంస్థలకు ఇవ్వాలని స్పష్టం చేశారు. రెవెన్యూ, అటవీ, టీఆర్అండ్‌బీ, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా, రోడ్ ట్రాన్స్‌పోర్టు అండ్ హైవేస్ మినిస్ట్రీ ఆఫ్ అధికారులు సమన్వయంతో పని చేసి సకాలంలో పలు సమస్యలను పరిష్కరించాలని విజయానంద్ సూచించారు.

## భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయండి

(మొదటిపేజి తరువాయి..)

సీఎస్ మాట్లాడుతూ భూసేకరణకు సంబంధించిన నిబంధనల ప్రకారరైతులకు నష్టపరిహారాన్ని అందించి సకాలంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి ఆయా నిర్మాణ సంస్థలకు అందించాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో వివిధ సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణకు సంబంధించిన భూసేకరణ పనులను మార్చిలోపు పూర్తి చేస్తామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ బి.నవ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు, నేషనల్ హైవే పిడి.పద్మజ, ఆర్అండ్‌బీ ఈఈ శంకర్‌రెడ్డి, కర్నూలు ఆర్డీవో సందీప్‌కుమార్ పాల్గొన్నారు.

## ఆడపిల్లలను చదివించండి..వారికి బంగారు భవిష్యత్తును కల్పించండి



**ఓర్వకల్లు,మేజర్ న్యూస్ :** ఆడపిల్లలకు విద్య నేర్పితే వారికి తల్లిదండ్రులు బంగారు భవిష్యత్తు కల్పించిన వారు అవుతారని సిడిపిఓ అనురాధ అన్నారు. మంగళవారం ఓర్వకల్లు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ భవనంలో కిశోర వికాసం పై అంగన్వాడీ టీచర్లకు సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ అనురాధ మాట్లాడుతూ కౌమార వయసుకు వచ్చిన పిల్లల పరిస్థితులు వారి అభివృద్ధి కోసం మార్గాల కోసం మండల స్థాయిలో కిశోర వికాసం శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని బాల్యవివాహాలతో ప్రసవ సమయంలో ఇబ్బందులు పడే అవకాశం ఉందని అన్నారు. శిక్షణ తరగతులలో యుక్త వయసులో బాలికల్లో చోటుచేసుకునే శారీరక మానసిక మార్పులకు అనుగుణంగా సానుకూల ప్రవర్తన కలిగి ఉండేలా చూడాలన్నారు. అనంతరం పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసి సూపర్వైజర్లు నజ్మ, అనూష అంగన్వాడీ టీచర్లు ఎంఎస్కేలు వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల తరలింపును నిలిపివేయాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఉయ్యాలవాడ గ్రామంలోని హరిజనవాడలో ఉన్న మండలప్రాథమిక పాఠశాల తరలింపును నిలిపివేయాలని మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు మీదివేముల నారాయణ, రామక్రిష్ణలు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్‌పాల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో ఎంతోమంది చిన్నారులు చదువుతున్నారన్నారు. పాఠశాలను తరలిస్తే వారి చదువులకు ఆటంకం కలుగుతుందన్నారు. విద్యార్థుల చదువులు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని డీఈవోను కోరారు.

# సీఎం కృషితో విశాఖ ఉక్కు పరిశ్రమకు ఆర్థిక భరోసా

(మొదటిపేజి తరువాయి..)

నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు హస్తినకు వెళ్లి వస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హస్తిన పర్యటనకు వెళ్లి వచ్చిన ప్రతిసారి ఏపీకి కేంద్రం గుడ్‌న్యూస్ చెబుతూనే ఉన్నారన్నారు. విశాఖస్టీల్ ప్లాంట్ కాపాడేందుకు రూ.11,440కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారా కేబినెట్ కమిటీ ఆమోదముద్ర వేసిందన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేట్‌పరం చేయాలని, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్‌రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏవిధంగాపరిరక్షించాలనిచంద్రబాబుఅహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యం ఉన్న కారణంగా అప్పుల్లో కూరుకునిపోయిందని ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు. 1994లో నష్టాల పేరుతో బీఐఎస్ఆర్ ప్రమాదం ఏర్పడితే దాన్ని అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి పునర్వ్యవస్తీకరణ జరపకుండా ప్లాంట్లను అమ్మడానికి ప్రయత్నించిందని అందుకు ఎర్రనాయుడు నేతృత్వంలో టీడీపీ ఎంపీలు పోరాటంతో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేయడం జరిగిందని 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొనడం జరిగిందని అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి స్టీల్ ప్లాంట్ చంద్రబాబు నాయుడు కృషితో గట్టెక్కిందన్నారు.

**ఎంపీ బైరెడ్డి శబరి :** ఉత్తరాంధ్రకే గాక యావత్ ఆంధ్ర రాష్ట్రానికి మణిహారం విశాఖ కర్మాగారమని, వేలాది మంది తెలుగు వారు కలిసి పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ అని విశాఖ ఉక్కు పరిశ్రమను పునరుజ్జీవింప చేయడానికి కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని నంద్యాల ఎంపీ, లోక్‌సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం ఎంపీ మాట్లాడుతూ నాపై ఉన్న కేసుల నుంచి విముక్తి కల్పించాలని కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టుపెడతానని గత సీఎంగా జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీ వెళ్లేవారని నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ వెళ్లి వస్తున్నారన్నారు. సీఎం ఢిల్లీ పర్యటనకు వెళ్లి వచ్చిన ప్రతిసారి ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెబుతూనే ఉందన్నారు. నేడు స్టీల్ ప్లాంట్‌ను సంక్షోభం నుంచి ఆదుకొనేందుకు చంద్రబాబు కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్ని కేంద్రం ప్రకటించడం అభినందనీయమన్నారు.

## హంద్రీనీవా(హెచ్ఎన్ఎస్) నీటితో గాజులదిన్నె ప్రాజెక్టు కళకళ

**హంద్రీనీవా నుంచి రోజులకు 100 క్యూసెక్కులు**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** గాజులదిన్నె ప్రాజెక్టు హంద్రీనీవా నీటితో కళకళలాడుతుంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 2.2 టీఎంసీ నీరు ఉంది. దీంతో రైతులు పంటసాగుకు సిద్ధమయ్యారు. హంద్రీనీవా నుంచి గత రెండు నెలలుగా రోజుకు 120 నుంచి 100 క్యూసెకు మేర నీరు జీడీపీకి వచ్చి చేరుతున్నాయి. జీడీపీ కింది ఈ ఏడాది రబీ సీజన్లో దాదాపు 13వేల ఎకరాల్లో ఆయకట్టు సాగు అయినట్లు తెలుస్తుంది. చాల మంది రైతులు ఆరుతడి పంటలను సాగు చేసుకున్నారు. జీడీపీ కింద సాగు చేసుకున్న పంటలకు ఈ ఏడాది మార్చి నెల చివరి వరకు నీరు విడ ఒదల చేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. అందుకు అధికారులు సైతం పంటలు చేతికి అందేవరకు నీరు విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుసుంది. జీడీపీ అధికారులు కుడికాలువ నుంచి ఎడమ కాలువ నుంచి అవసరమైన మేర నీటిని విడుదల చేస్తున్నారు. అనవసరమైన సమయంలో రెండు కాలువలకు నీటిని నిలిపివేసి మరో వారం రోజుల తరువాత రైతుల పంటలకు అవసరమైన సమయంలో నీటి విడుదల చేస్తు నీటిని వృధాకాకుండా పోదుపుగా వాడుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.



గాజులదిన్నె ప్రాజెక్టులో ఉన్న నీరు

## అమ్మాయిలు చదువులు క్రీడల్లో నే కాదు అన్నిరంగాలలో రాణించాలి.. ఎమ్మెల్యే పార్థసారథి




రాజేశ్వరిని శాలువకప్పి సన్మానిస్తున్న ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** అమ్మాయిలు చదువులు, క్రీడలలోనే కాకుండా ప్రస్తుతం అన్ని రంగాలలో రాణించాలని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి కోరారు. మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని కస్తూరిబా బాలికల పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. గోనెగండ్ల కస్తూరీ బా పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న రాజేశ్వరి ఇటీవల మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో జాతీయ స్థాయిలో బేస్బాల్ పాల్గొని తన ప్రతిభను చాటింది. ఈ విషయం తెలుసుకున్న ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి గోనెగండ్ల లో రాజేశ్వరి చదువుతున్న పాఠశాలకు వచ్చి రాజేశ్వరికి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆడపిల్ల పుట్టగానే బయపడే నేటి సమాజంలో ఈ లాంటి అమ్మాయిలను చూసి మిగత అమ్మాయిలు కూడా క్రీడలలో, చదువులలో రాణించాలన్నారు. వారికి తల్లిదండ్రులు తగిన ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. ఈ ఆమ్మాయిలు నుంచి క్రీడాకారులుగా ఎదగాలంటే ఆర్థిక ఇబ్బందులు ఉంటాయి కావున ఈవిషాయాని సంబందింత మంత్రి, అలాగే సీఎం దృష్టికి తీసుకు వెలతానని పార్థసారథి తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో బాలురికన్న బాలికలే ఎక్కువగా విజయాలు సాధిస్తున్నారని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీఐ గంగాధర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## కుక్క అడ్డురావడంతో ప్రమాదం.. వ్యక్తి మృతి



మృతి చెందిన నారాయణ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహనానికి కుక్క అడ్డు రావడంతో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎమ్మిగనూరు మండలంలోని సోగనూరు గ్రామానికి చెందిన ఎస్.ముక్కరన్న కుమారుడు సప్పోగు నారాయణ పొలం పనుల నిమిత్తం పనిచేసి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో సోగనూరు పరిధిలోని భీమిరెడ్డి పొలం దగ్గర కుక్క బైకుకు అడ్డు రావడంతో వాటిని తప్పించబోయి బైకు అదుపు తప్పి కిందకు పడ్డాడు. కుటుంబ సభ్యులకు భార్యకు సమాచారం ఇవ్వగ హుటా హుటిగా స్థానిక ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా వైద్యులు చనిపోయాడాని నిర్ధారించారు. ఇతనికి భార్య బుజ్జమ్మతోపాటు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు అయ్యారు.

## పశువైద్య ఆరోగ్య శిబిరాన్నిరైతులు సద్వినియోగం చేసుకోవాలి

**డాక్టర్ పశువైద్యాధికారి వికాస్ తేజ్..**

**పెద్దకడబూరు మేజర్ న్యూస్ :**

ఈనెల 20వతేదినుండి పెద్దకడుబూరు మండలంలో వివిధ గ్రామాలలో జరిగే పశువైద్య ఆరోగ్య శిబిరాలను ప్రతి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కంభళదిన్నే పశువైద్యాధికా రి డాక్టర్ వికాస్ తేజ్ అన్నారు. మంగళవారం పెద్ద కడుబూరుమండ ల పరిదిలోని కంభళదిన్నే.కంభళదహల్.జాలవాడీ తదితర గ్రామాల లో జరిగిన పశువైద్య ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన పలువురురైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మీయొక్క గ్రామాలలో ఉన్న తమ యొక్క పశువులకు నట్టల నివారణ మందులను తాపించాలన్నారు. అలాగే గర్భకోశ వ్యాదులు సోకిన పశువులకు ప్రథమ చికిత్స చేయించడం. చూడి కట్టిన పశువుల వాటికి ప్రథమ చికిత్స చేయించడం జరిగిందని తెలిపారు. అధేవిధంగా గోర్రెలకు కూడా నట్టల నివారణ మందులు తాపించడం వలన గొర్రెలు. మేకలు ఆరోగ్యంగా ఉంటాయని అలాగునే ఇతర వ్యాధులకు గురైన పశువులకు కూడా వైద్యం చేయించామని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ అధికారి రామకృష్ణ ఎ. హెచ్ ఎ. లు రాజశేఖర్. సాయిక్రిష్ణ. అఖిల. గోపాల మిత్రులు శరణప్ప. శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్‌బాల్ టోర్నీ విజేత హైదరాబాద్ జట్టు

**రన్నర్ గా నిలిచిన వైఎఫ్ఏ ఎమ్మిగనూరు జట్టు**
**బహుమతులను అందజేసిన తహసీల్దార్, టీడీపీ నాయకులు, ఆర్గనైజర్లు**
**ముగిసిన బీవీ స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంట్**



ఫలక్‌నుమా జట్టుకు షీల్డ్ ని అందజేస్తున్న దృశ్యం



రన్నర్ గా నిలిచిన వైఎఫ్ఏ ఎమ్మిగనూరు జట్టు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా గత 7 రోజులుగా నిర్వహిస్తున్న మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి స్మారక ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్రాష్ట్ర ఫుట్‌బాల్‌టోర్నమెంట్ విజేతగా ఫలక్‌నుమా ( హైదరాబాద్ ) జట్టు నిలిచింది. ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఆర్గనైజర్ వాల్మీకి రామకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఫైనల్ లో వైఎఫ్ఏ ఎమ్మిగనూరు జట్టు వర్సెస్ ఫలక్‌నుమా ( హైదరాబాద్ ) జట్లు తలపడ్డాయి. ఇందులో ఫలక్‌నుమా విజయం సాధించింది, రన్నర్ జట్టుగా వైఎఫ్ఏ ఎమ్మిగనూరు జట్టు నిలిచింది. ఫైనల్ మ్యాచ్ ఇరు జట్ల మధ్య హోరాహోరీగా కొనసాగింది. ఫలక్‌నుమా ( హైదరాబాద్ ) జట్టు 4-2 పెనాల్టీలో ఎమ్మిగనూరు జట్టు పై విజయం సాధించింది. మొదటి బహుమతిరూ. 150000/-ఫలక్‌నుమా దక్కింది. రెండోబహుమతి రూ. 100000/- వైఎఫ్ఏ ఎమ్మిగనూరు జట్టుకు దక్కింది. 3వ బహుమతి రూ. 50000/- గోల్డెన్ హైదరాబాద్ జట్టుకు దక్కింది. 4వ బహుమతి రూ. 25 వేలు చైతన్య ఎఫ్సి జట్టుకు దక్కింది. ఇందులో టోర్నమెంట్ బెస్ట్ ప్లేయర్ గా సమీర్ ( హైదరాబాద్ ), బెస్ట్ టీమ్ గా ఎమ్మిగనూరు బీ-టీం జట్టు, బెస్ట్ గోల్ కీపర్ గా రాము ( ఎమ్మిగనూరు ), టాప్ స్కోరర్ 8 గోల్స్ కొట్టిన హైదరాబాద్ జట్టుకు చెందిన గణపతి నిలిచాడు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మిగనూరు తహసీల్దార్ శేషఫని, విద్యుత్ డిఈ నాగేంద్రప్రసాద్, హెచ్ఎం కృష్ణమూర్తి, గర్ల్స్ కాలేజ్ ప్రిన్సిపల్ వనిజారాని, టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు రామదాస్ గౌడ్, మహేంద్ర, భాస్కర్, బందెనవాజ్ ఇషాక్, అమాన్, నరసింహ దామా, శివకుమార్, సలీం తదితరులు వీరందరికీ బహుమతులు క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు శ్రీ నిలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వివిధ క్రీడల్లో రాష్ట్ర అంతర్ రాష్ట్రం నుంచి క్రీడాకారులు పాల్గొనడం ఎంత సంతోషకరంగా ఉందన్నారు. ఎమ్మిగనూరులో జరిగిన క్రీడలో రాయలసీమ ప్రాంతంలో ఎక్కడ జరగవని, ఒక పండుగ వాతావరణంలో క్రీడలు ఏర్పాటు చేయడం, వారిని ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమన్నారు. 7 రోజుల నుండి ఎంతో శ్రమించిన ఫుట్‌బాల్ బీవీ టోర్నమెంట్ ఆర్గనైజర్లకువారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫుట్బాల్ సీనియర్ ప్లేయర్, కోచర్ మాబు సాహెబ్, సీనియర్ ఆటగాళ్లు భరత్ అడిషనల్ ఎస్పీ, ఈరన్న, హనీఫ్, నరసింహారాజు, శ్రీనివాసులు, ఉప్పర నాగరాజు, నాగేంద్ర కుమార్, మాజీ బిఎస్ఎఫ్ సత్య, బీవీ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు వాల్మీకి రామకృష్ణ నాయుడు, కామర్తి మహేష్, నాగూర్ భాష, ఎన్.బి.కె ఈరన్న, స్పోర్ట్స్ చైర్మన్ గట్టు అల్తాఫ్, మన్సూర్ బాషా, జిలాని బాషా, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సెపక్ తక్రా పోటీల మస్కట్ ను ఆవిష్కరించిన మంత్రి ఫరూక్




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఈ నెల 29 నుంచి నంద్యాల జరగే జాతీయ స్థాయి జూనియర్స్ సెపక్ తక్రపోటీల మస్కట్ ని మంత్రి ఫరూక్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఇలాంటి సెపక్ తక్రా క్రీడలను నంద్యాల ప్రాంతానికి కొత్తగా తీసుకొచ్చినందుకు క్రీడాభారతి సభ్యులందరిని అభినందించారు. ఇలాంటిక్రీడలను ప్రోత్సహిస్తునందుకు నంద్యాల జరుగుతున్నందుకు నంద్యాల ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని వస్తున్నందుకు అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాభారతి జిల్లా అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ నంద్యాల క్రీడాభారతి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారి సెపక్ తక్ర జాతీయ స్థాయి టోర్నమెంట్ నిర్వహించడం అది నిర్వహించడం చాలా గర్వంగా ఉందన్నారు. 29 వ తేదీనుంచి జరిగే ఈ కార్యక్రమాన్ని క్రీడాభారతి సభ్యులందరూ ఈ గేమ్‌ను ప్రమోట్ చేసి ఈ ఈవెంట్ ను విజయవంతం చేయాలని కోరారు. డాక్టర్ రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఈలాంటి వినూత్న మైనటువంటి క్రీడలను నంద్యాల విద్యార్థులకు పరిచయం చేసి భవిష్యత్ లో నంద్యాల ప్రాంతం నుంచి అన్ని క్రీడలలో మెరికల లాంటి విద్యార్థులను తయారు చేయాలనే సంకల్పంతో ఈ ఈవెంట్ ఆర్గనైజ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో క్రీడాభారతి సెక్రటరీ సుధాకర్ , సెపక్ తక్ర జాతీయ ఉపధ్యక్షులు శ్రీనివాసులు ,క్రీడాభారతి నందికొట్కూరు అధ్యక్షులు శ్రీధర్ , క్రీడాభారతి సభ్యులు, సెపక్ తక్ర కు సంబందించినటువంటి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఓబులంపల్లిలో రూ .40 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు

**పర్యవేక్షిస్తున్న టిడిపి నాయకులు గౌరు రామకృష్ణారెడ్డి**



పనులను పరిశీలిస్తున్న గౌరు రామకృష్ణారెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** మండలంలోని ఓబులంపల్లి గ్రామంలో రూ. 40 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణం పనులు చురుకుగా జరుగుతున్నాయి. మండల టిడిపి నాయకులు, ఎన్ఆర్ఐ గౌరు రామకృష్ణారెడ్డి స్వయంగా సిసి రోడ్ల నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగా ముల్లా ఇబ్రహీం ఇంటి వద్ద నుంచి తెలుగు గంగ కల్వర్టు వరకు సిసి రోడ్డు నిర్మాణం పూర్తయింది.. అలాగే దూదేకుల కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చివరి దశలో ఉంది.. తువ్వపల్లె భాషా బజార్లో నేటి నుంచి అనగా బుధవారం నుంచి సిసి రోడ్డు నిర్మాణం జరగనుంది.. ఈ సందర్భంగా టిడిపి నాయకులు గౌరు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామంలోని పలు వీధుల్లో సిసి రోడ్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.. అందులో భాగంగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. పంచాయతీరాజ్ అధికారుల దృష్టికి గ్రామంలో ఏర్పాటు చేయవలసిన రోడ్ల గురించి వివరాలు తెలపడం జరిగిందన్నారు. ప్రస్తుతానికి 40 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. కాగా గ్రామంలోనికొన్ని వీధుల్లో సిసి రోడ్లు మరియు డ్రైనేజీలు ఏర్పాటు చేయాల్సి ఉందని గ్రామస్తులు తెలిపారు. నిధులు మంజూరు చేయాలని ఓబులపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి



మందులను పంపిణీ చేస్తున్న వైద్యులు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** గ్రామాలలో పాడిరైతులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యాధికారులు సాయిబాబా,దీపకుమారిలు తెలియజేసారు.మండలం లోని చిన్నబోధనం గ్రామంలో పశు వైద్యాధికారి సాయిబాబా,మద్దూరు గ్రామంలో దీపాకుమారిల ఆధ్వర్యంలో మంగళవారం పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు.ఈ సందర్భంగా పశువులకు,గొర్రెలకు,మేకలకు,ఎద్దులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు.కార్యక్రమం లో విఎల్ఓ లు మురళికృష్ణ,జమాల్‌వలి,గోపాలమిత్ర వీరయ్య,ప్రదీప్, ఏహెచ్ఏలు,రైతులు పాల్గొన్నారు.

# మే 31 వరకే తెలుగు గంగకు నీరు



తెలుగు గంగ కాలువను పరిశీలిస్తున్న ఎస్ ఈ శివప్రసాద్ రెడ్డి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ఈ ఏడాది మే నెల 31 వరకు దశలవారీగా తెలుగు గంగ ప్రధాన కాలువకు సాగునీరు రైతులకు ఇవ్వడం జరుగుతుందని తెలుగు గంగ ఎస్ ఈ శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని 28,29ప్రధాన కాలువను పరిశీలించారు. తెలుగు గంగ కాలువ కు మరమ్మతులను గుర్తించడం జరిగింది. 28వ బ్లాక్ 29వబ్లాకు లైనింగ్ పనులు కూడా చేపట్టేందుకు అంచనాలు వేయడం జరిగిందన్నారు. నివేదికలను ప్రభుత్వానికి సమర్పిస్తామని, మంజూరైన వెంటనే తెలుగు గంగ ప్రధాన కాలువకు మరమ్మత్తులతోపాటు నేను కూడా చేయడం జరుగుతుందన్నారు. పంటకాలను కూడా రేపు పునరుద్ధరిస్తామన్నారు. రైతులు ఆరుతడి పంటలు మాత్రమే రబి లో లో సాగు చేసుకోవాలని సూచించారు. రిజర్వాయర్లో నీరు తక్కువగా ఉన్నందున ఏడాది మే 31 వరకు దశలవారీగా నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఆయన వెంట ఈఈ శివ శంకర్ రెడ్డి, డీఈఈ లు గురుమూర్తి, అనిల్ కుమార్ రెడ్డి, రత్నరాజు, వెంకటరమణ ఏఈఈ లు మోహన్ కుమార్ రెడ్డి, వినయ్ కుమార్, నాయక్ టిడిపి నాయకులు యామా వెంకటరమణారెడ్డి, శివారెడ్డి తదితరులు ఉన్నారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి - ఎ.ఒ ప్రమీళ




పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న ఎ.ఒ ప్రమీళ, వ్యవసాయ సిబ్బంది , రైతులు

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారిని ప్రమీళ రైతులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని డబ్ల్యు గోవిందిన్నె రైతు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని ప్రమీళ మాట్లాడుతూ రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. రైతులకు బీజాంమృతం, ఘనామృతం తదితర ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో అవగాహన కల్పించారు. రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందేందుకు కృషి చేయాలని రసాయన ఎరువులు వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువుల వాడకంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. ప్రమీళ, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి పని కల్పిస్తాం..ఎంపీడీఓ.రాణెమ్మ

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో వలసల నివారణకు చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ సిబ్బదికి ఎంపీడీఓ రాణెమ్మ సూచించారు.మండల ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి పని కల్పించి వలసల నివారణకు చర్యలు తీసుకువాలని సూచించారు. అందులో భాగంగా మంగళవారం ఉపాది హామీ ఏపీఓ గొల్లలదొడ్డి గ్రామంలో జరుగుతున్న ఉపాది పనులను తనిఖీ చేశారు. అనంతరం ఏపీఓ మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలోఉపాది హామీ పనులు జరుగుతున్నాయి అని తెలిపారు. మండలంలో జాబ్ కార్డు వున్నా ప్రతి కుటుంబం ఉపాది హామీ పథకం కల్పిస్తున్న ఉపాధిని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పని కొచ్చే వేతనదారులు పని ముట్లు తమ వెంట తెచుకోవాలని నిర్ణిత కొలతల ప్రకారం పని చేసి పనికి తగ్గ వేతనం తీసుకోవాలని సూచించారు.



# భూసారా పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

**- నేషనల్ ఫెస్టిసర్వైవలెన్స్ యాప్ ద్వారా తెగుళ్ళ గుర్తింపు**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** రైతులు పంటలు సాగు చేసేముందు భూసారా పరీక్షలు నిర్వహించి వాటి ఫలితాల ఆధారంగా అవసరమైన ఎరువులు వాడాలని, దీని వల్ల పెట్టుబడులు తగ్గి అధిక దిగుబడి పొందవచ్చని ఏఓ విష్ణువర్ధన్ రెడ్డి, డిఆర్‌సి ఏఓ హేమలతలు అన్నారు. మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని పిన్నాపురం, శ్రీపతిరావుపేవట గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైతులు పచ్చిరొట్టే ఎరువులను వాడడం ద్వారా భూసారాన్ని పెంచుకోవచ్చని అన్నారు. అలాగే మినుము, మొక్కజొన్న పంటల సాగులో సస్యరక్షణ చర్యల గురించి వివరించామన్నారు. రైతులు వారి గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలలో పంట నమోదు , ఈకెవైసి తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. రైతులు పంటల్లో పురుగులు, తెగుళ్ళను స్వయంగా గుర్తించేందుకు గుర్తించేందుకు నేషనల్ ఫెస్టిసర్వైవలెన్స్ యాప్ ఉపయోగపడుతుందని, దాన్ని ఏ విధంగా వాడాల్లో యాప్ గురించి రైతులకు క్షేత్ర స్థాయిలో వివరించడం జరిగిందన్నారు.పట్టు పరిశ్రమ అధికారిని అరుణ, వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్, రైతు సేవా కేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



సూర్య



# విశాఖ ఉక్కు కర్మాగారానికి పూర్వ వైభవం

- రాష్ట్ర గౌరవాన్ని, హక్కులను కాపాడేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే...
- టీడీపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వైకుంఠం శివ ప్రసాద్



మాట్లాడుతున్న వైకుంఠం శివ ప్రసాద్

**ఆలూరు,మేజర్ న్యూస్ :** విశాఖ ఉక్కు కర్మాగారానికి పూర్వ వైభవం తీసుకురావడంలో సిఎం చంద్రబాబు పాత్ర ఎంతో కీలకమని అదే విధంగా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి కేసుల మాఫీ కోసం విశాఖ ఉక్కుని అమ్మకానికి పెడితే, చంద్రబాబు రాష్ట్రానికే మణిహారమైన విశాఖ ఉక్కు ప్లాంట్ ను కాపాడేందుకు అహర్నిశలు శ్రమించారని రాష్ట్ర టీడీపి కార్యనిర్వహక కార్యదర్శి వైకుంఠం శివ ప్రసాద్ అన్నారు. మంగళవారం ఆలూరు లో మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుఅన్న నానుడిని శాశ్వతం చేస్తూ ఆంధ్రులందరూ గర్వంతో చెప్పుకునే ఘనత కూటమి ప్రభుత్వానికి ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధే ధ్యేయమని ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కుఉత్పత్తి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా మూతపడే స్థితికి చేరిందని అలాగే పోలవరం, అమరావతి నిర్మాణాలతో పాటు విశాఖ ఉక్కు కర్మాగారం పునరుజ్జీవంపై దృష్టిపెట్టిన చంద్రబాబు ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ ప్రధాని, కేంద్ర మంత్రులకు విశాఖ ఉక్కును ఆదుకోవాలని చేసిన విజ్ఞప్తులు ఫలించాయని అన్నారు. విశాఖ ఉక్కు కి 18వేల కోట్ల వరకు సాయం అవసరమని కేంద్ర ఉక్కుశాఖమంత్రి కుమారస్వామి కి టీడీపీ రాష్ట్రఅధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు,ఎంపీ భరత్ లు విన్నవించడంతో కేంద్రం ఎమర్జన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద, జీఎస్టీ చెల్లింపులకోసం ముడి సరుకుల కోసం రూ.1650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం అందించిందన్నారు.మళ్లీ చంద్రబాబు విన్నపం మేరకు రూ.11,440కోట్ల ఆర్థిక సాయం ప్రకటించడం గర్వించదగ్గ విషయం అన్నారు. 1994లో విశాఖ ప్లాంట్ నష్టాల్లో కూరుకుపోయిన సందర్భంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మడానికి యత్నించగా స్వర్గీయ ఎర్రన్నాయుడి నేత్రత్వంలోని టీడీపీ ఎంపీల బృందం చేసిన పోరాటంతో కాంగ్రెస్ సర్కార్ వెనక్కు తగ్గిందన్నారు. అనంతరం 1998లో నాటి ప్రధాని వాజ్ పేయ్ ని ఒప్పించి, రూ.1650 కోట్లు, మాజీ కేంద్రమంత్రి నవీన్ పట్నాయక్ రూ.1333 కోట్ల రుణాన్ని ఈక్విటీగా మార్చి, విశాఖస్టీల్ ప్లాంట్ కోసం ఇచ్చారన్నారు.ఆనాడు కేంద్రమిచ్చిన చేయూతతో నష్టాల్లో ఉన్న ప్లాంట్ ను రక్షించింది చంద్రబాబే నేడు అదే ప్లాంట్ కు పునరుజ్జీవం కల్పించింది చంద్ర బాబు అని తెలిపారు. కానీ వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆయన పార్టీ కేవలం ఉనికికోసం, రాజకీయాల కోసం చేసే దుష్ప్రచారాన్ని ప్రజలు ఎప్పటికీ నమ్మరని వైకుంఠం శివ ప్రసాద్ గారు తెలిపారు. బుధవారం మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## నంద్యాలను స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దండి : కలెక్టర్ రాజకుమారి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలు మొక్కుబడి రీతిలో కాకుండా ముమ్మరంగా చేపట్టి నంద్యాల జిల్లాను స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎన్‌ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి చెత్త సంపద తయారీ కేంద్రాలు, సామూహిక మరుగుదొడ్ల కాంప్లెక్సులు తదితర పారిశుధ్య కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా పంచాయతీ అధికారి జమీవుల్లా, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహర్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లాను స్వచ్ఛ జిల్లాగా చూపించేందుకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో సాధించాలని పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంటింటి నుంచి సేకరించిన చెత్తను తడి,పొడి చెత్తను విభజించి చెత్త నుంచి సంపద వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త సంపద తయారీ కేంద్రాలు వినియోగంలోకి తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు పూర్తిస్థాయి శ్రద్ధ పెట్టి సంపూర్ణ పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు. కొత్తపల్లి, శిరివెళ్ళ, పాములపాడు, బండి ఆత్మకూరు మండలాల్లో క్లోరినేషన్, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు శుభ్రపరచడం తదితర పారామీటర్లలో వెనుకబడి ఉన్నారని పనితీరు మెరుగుపరుచుకుని ప్రగతి చూపించకపోతే ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ విజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఈఓఆర్డీలు శ్రద్ధతో పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలో 417 సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి 192పూర్తి అయ్యాయని, ఇంకా ప్రారంభించని 167, వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న సామూహిక మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలన్నారు.

## సోషలిస్టు రాజ్య స్థాపికుడు కామ్రేడ్ విఐ లెనిన్ శత వర్థంతి



లెనిన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** సోషలిస్టు రాజ్య స్థాపికుడు కామ్రేడ్ విఐ లెనిన్ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్‌బాబు , ఏఐటీయుసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓబి నాగరాజు, ఏఐటీయుసీ పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకన్న, అధ్యక్షులు భీమేష్, జిల్లా సమితి సభ్యులు బికెఎంయు నియోజకవర్గ నాయకులు కొత్తూరు గంగన్న, మునియప్ప, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారయణ, రైతు సంఘం కార్యదర్శి ఎల్లప్ప, ప్రజానాట్య మండలి నాయకులు శివరాముడులు పేర్కొన్నారు. సోమవారం కామ్రేడ్ విఐ లెనిన్ శత వర్థంతి సందర్భంగా, వారు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, రష్యాలో ప్రథమ సోషలిష్ట్ రాజ్యాన్ని ఏర్పాటు చేసిన లెనిన్ స్పూర్తిగా తీసుకొని భారతదేశంలో కూడ 1917 రష్యా విప్లవం తరువాత సమ సమాజ స్థాపనే ధ్యేయంగా పనిచేస్తూ, కార్మికుల కష్ట జీవులకు బడుగు బలహీన వర్గాలకు అండగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో ఇన్సాఫ్ కమిటీ నాయకులు వలి, తాయన్న, సూరి, తదితరులు పాల్గొన్నారు.

## రోబో తయారిపై మెకానికల్ విద్యార్థులకు శిక్షణ



విద్యార్థులకు రోబో తయారివిధానంపై శిక్షణ ఇస్తున్న సునీల్ కుమార్

**పాణ్యం, మేజర్ న్యూస్:** మండలంలోని ఆర్జీయం ఇంజనీరింగ్ కళాశాలలో మంగళ వారం రోబో తయారిపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంబించారు. మెకానికల్ విభాగంలో ఆధ్వర్యంలో బెంగళూరు యూని ఫెస్ట్ రోబోట్ సంస్థ యండి సునీల్ కుమార్ శిక్షకుడిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రోబోల తయారి విడిభాగాల అనుసంధానం పనితీరు విధానంపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. రోబోల తయారిద్వారా పలు పారిశ్రామిక రంగాలలో ఉపాధి పొందవచ్చని మెకానికల్ హెచ్ ఓ డి డాక్టర్ తిరుపతి రెడ్డి పెర్కొన్నారు. శిక్షణ అనంతరం విద్యార్థులు గ్రూపులుగా ఏర్పడి సొంత సంస్థలను ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందవచ్చు అన్నారు. ఏదైన మంచి ప్రజెక్టు ఏర్పాటు చేసుకొనే విద్యార్థులకు కళాశాల ప్రొత్సాహం అంది స్తుంద న్నారు. ఈ శిక్షణలో మూడు సంవత్సరం మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గో న్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్, కళాశాల డైరక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ అల్తాప్ హుస్సేన్ , డాక్టర్ సిద్దారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## అంతర్జాతీయస్థాయి జంప్‌రోప్‌లో రిషిక్‌నాగేష్‌కు సిల్వర్ మెడల్



రిషిక్‌నాగేష్‌ను అభినందిస్తున్న రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ స్థాయి జంప్‌రోల్ పోటీలలో ఇండి 30సెకండ్లు సైక్లింగ్ డబుల్ టచ్ స్పీడ్‌లో ఇండియా తరపున సిల్వర్ మెడల్‌ను సాధించిన రిషిక్ నాగేష్ ను రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అభినందించారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలువగా నంద్యాల జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయి జంప్‌రోప్ పోటీలలో నేపాల్ ఇండియా తరపున సిల్వర్ మెడల్ సాధించిన రిషిక్‌ను ఫరూక్ అభినందించినట్లు ఏపీ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఏపీరెడ్డిలు తెలిపారు. జంప్‌రోప్ సెక్రటరీ సుబ్బయ్యలు పాల్గొన్నారు.

## వ్యక్తిపై ఛీటింగ్ కేసు నమోదు



తిరుమల

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కానిస్టేబుల్ సెలక్షన్స్‌లో పాల్గొన్న వ్యక్తిపై ఫోర్జరీ ఛీటింగ్ కేసు నమోదైంది. నగరంలోని 2వ బెటాలియన్‌లో జరుగుతున్న కానిస్టేబుల్ దేహధారుడ్య పరీక్షల్లో పబ్బిత తిరుమల అనే వ్యక్తి మంగళశారం దేహదారుధ్య పరీక్షకు హాజరై అర్హత సాధించలేదు. అయితే తిరిగి తన హాల్‌టికెట్‌లో సెలక్షన్ బోర్డు వేసే హాలోగ్రామ్‌ను ముద్రించి తాను అర్హత సాధించినట్లు హాల్‌టికెట్‌లో టిక్ మార్క్ వేసుకొని 1,600 మీటర్ల పరుగు పందెంకు పాల్గొనడానికి వచ్చాడు. అక్కడ ఉన్న ఆర్ఐ పబ్బిత తిరుమల సర్టిఫికెట్లను చెక్ చేయగా ఛాతీ కొలతల పరీక్ష ల్లో అర్హత సాధించలేదని గుర్తించి 4వ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అతనిపై కేసు నమోదు చేసి ముద్దాయిని అరెస్టు చేశారు.

## చికిత్స పొందుతూ కోలుకోలేక యువకుడు మృతి



మృతి చెందిన నాగేంద్ర ప్రసాద్

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** కడుపు నొప్పి తాళలేక పురుగుల మందు త్రాగి చికిత్స పొందుతూ కోలుకోలేక వ్యక్తి మృతి చెందిన సంఘటన పలుకూరు గ్రామంలో చోటుచేసుకుంది. పలుకూరు గ్రామానికి చెందిన చాకలి నాగేంద్ర ప్రసాద్ (26) ఈ నెల 13న పలుకూరు శివారు ప్రాంతంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అది గమనించిన స్థానికులు కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మంగళవారం నాడు కోలుకోలేక నాగేంద్ర ప్రసాద్ మృతి చెందినట్లు నందివర్గం ఎస్. ఐ వెంకట సుబ్బయ్య తెలిపారు. మృతి చెందిన వ్యక్తికి భార్య కుమా రుడు, కుమార్తె ఉన్నారు. కాగా భార్య చాకలి మద్దమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నందివర్గం ఎస్.ఐ తెలిపారు.

## చికిత్స పొందుతూ .. కోలుకోలేక వ్యక్తి మృతి



మృతి చెందిన సంకలి రవి

**ఓర్వకల్లు ,మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడి గాయాలై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక వ్యక్తి మృతి చెందాడని ఎస్సై సునీల్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలమేరకు మండల పరిధిలోని హుస్సేనాపురం గ్రామానికి చెందిన సంకలి రవి (వయస్సు 25) తండ్రి దస్తగిరి అను వ్యక్తి ఏపీ 21 ఎల్ 6500 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై ఈనెల 18వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో ఓర్వకల్లు నుండి హుసేనాపురం కు వెళ్తుండగా ద్విచక్ర వాహనానికి కుక్క అడ్డు రావడంతో దానిని తప్పించబోయి కిందపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడని మృతుడి తండ్రి దస్తగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఇంకా వివాహము కాలేదని ఎస్ఐ తెలిపారు.